**జనపనేని కస్తూరి చంద్రమౌళి**

# [illegible]

"ఏమండీ!" మలయ సమీరంలా తీయని పిలుపు మనసును తట్టిలేపుతుంటే బద్ధకంగా కనులు తెరిచాడు రఘు. "ఇంత బద్ధకమయితే ఎలాగండీ! ఆఫీసుకి పరిగెత్తుతారా?" లేని పెద్దరికం నెత్తిన వేసుకుని వసుధ దీర్ఘాలు తీస్తుంటే యథాలాపంగా టైంపీసు వంక చూసి ఉలిక్కిపడ్డాడు. ఏడున్నర దాటింది.

"బాప్‌రే!" అంటూ ఒకటే పరుగు తీసాడు బాత్‌రూంలోకి.

గబగబా అన్ని పనులూ ముగించుకుని స్నానంకూడా పూర్తిచేశాడు. ఇంత త్వరగా తెమిలిన తనను చూస్తే వసుధకు అదో వింత అని నవ్వుకుంటూ బయటికి వచ్చిన రఘుకి వేడివేడి కాఫీతో స్వాగతం పలికింది వసుధ. కాఫీ సిప్ చేస్తూ కిటికీలో నుండి పరిసరాలు పరికించాడు. తెల్లగులాబీలు అయిదో, ఆరో విచ్చుకుని తాజాగా కిలకిలా నవ్వుతున్నట్లు కనిపించాయి.

ఆ పూలు వసుధకి చూపించాలని ఇటు తిరిగిన రఘు మాటలు రానివాడిలా అలాగే చూస్తూ నిల్చుండిపోయాడు. తెల్లని ఆర్గండి చీరలో మల్లెపువ్వులా తయారయింది వసుధ. వసుధని చూడగానే తానెందుకింత మైమరచిపోతాడు? పెళ్ళయిన కొత్తలో భార్యలో కొత్త కొత్త లోకాలు కనిపించడం, మైమరపు కలగడం సహజం. కానీ ఈ కుసుమ కోమలిని ఎప్పుడు చూసినా తనకు కలిగే భావన ఏమిటి? బుట్టెడు మల్లెపూలు ఫక్కున నవ్వినట్లు, విరిసిన పారిజాతాలు జలజలా మీద రాలినట్లు, వెన్నెల లోకాలలో విహరిస్తున్నట్లుండే తన భావన నిత్యనూతనంగా ఉంటున్నదే!

పోనీ తనంటే ఇష్టపడి కోరి చేసుకున్నాడు. మరి అమ్మ!. కోడలిని చూసుకుని ఒకటే మురిసిపోతుంది. తన చెల్లెలు అన్నయ్యకంటే వదిన మంచిదని వదిన దగ్గరే గారాలు పోతూ ఉంటుందేం? ఇంత మంచి హృదయంగల శ్రీమతిని తన కందించిన ఆ కనిపించని దేవునికి నిత్యం కృతజ్ఞత లర్పిస్తుంటాడు రఘు.

కాఫీ కూడా తాగకుండా తననే చూస్తూ ఉన్న భర్తను చూసేసరికి వసుధ బుగ్గలు సిగ్గుతో ఎర్రబడ్డాయి. "సరే! ఈరోజు అయ్యగారు ఆఫీసుకని వెళ్ళినట్లే! త్వరగాకానివ్వండి! ప్లీజ్" అంటూ హడావిడి చేసింది. తొమ్మిదిన్నర అయ్యేసరికి ఇద్దరూ తయారయ్యారు.

"మావారు మంచివారట. ఈ రోజు నన్ను ఆఫీసుదాకా స్కూటరుమీద వదులుతారట" బ్రతిమాలింది వసుధ.

"మా ఆవిడ ఏడు మల్లెపూవుల ఎత్తట. అందుకని నేను ఆఫీసుదాకా ఎత్తుకుని వెళ్తానట" మాటలు పూర్తవకుండా ఛీ! ఛీ! అనుకుంటూ బస్‌స్టాండ్ వైపు అడుగులు వేసింది.

"ఏయ్! వసూ! ఆగు. హాస్యమాడితే అంత కోపమా?" నవ్వుకుంటూ వచ్చి వసుధను స్కూటరు మీద ఎక్కమన్నాడు.

"నాకేమనిపిస్తుందో చెప్పమంటారా?" దారిలో అంది వసుధ.

"నాకు తెలుసులే? త్వరలో నాకొక పాపనివ్వాలని కదూ?"

"అబ్బబ్బ! నోరు తెరిస్తే అన్నీ అవే మాటలు" అంటూ ముద్దుముద్దుగా విసుక్కుంది. "అదికాదండీ!"

"మరేవిటండీ!"

"ఇదివరకు నా చిన్నప్పుడు రిక్షాలమీద వెళ్ళేవాళ్ళని చూసి రిక్షామీద వెళ్తే బాగుండునని అనుకునేదాన్ని. పెద్దదాన్నయ్యాక అమ్మ రిక్షామీదే పంపేది స్కూలుకు. అప్పుడు స్కూటరు మీద వెళ్తే బాగుండుననుకునేదాన్ని.ఆ కోరిక తీరేసరికి ఇప్పుడు కారుమీద వెళ్తే బాగుండుననిపిస్తోంది."

"ఇంకా నయం! ఈ ఆఫీసరు మొగుడు మినిష్టరయితే బాగుండుననలేదు." అతని మాటలు పూర్తి కానీయకుండా చెయ్యిపెట్టి ఆపేసింది. ఆఫీసు దగ్గర దిగివెళ్తూ.

"మర్చిపోకండి. ఈ రోజు మనకి సినిమా ప్రోగ్రాం వేశారు" అంది.

"మర్చిపోతే ఇంకేమయినా ఉందా!" లెంపలు వేసుకుంటున్న రఘుని చూసి మురిపెంగా నవ్వుకుంది వసుధ.

* * *

సినిమా సినిమా అని గొడవ చేసింది. ఇంత వరకూ రాలేదేమిటా అనుకున్నాడు. అయిదున్నర దాటేవరకు దగ్గర్నుంచి ఎందుకు రాలేదా అనే ఆరాటం మొదలైంది. అసహనంగా ఎదురు చూస్తున్న రఘు వసుధ వాళ్ళ ఆఫీసు బాయ్ రావటంతో ఆశ్చర్యంగా ఎదురువెళ్ళాడు.

"అయ్యా! మీరు అర్జెంటుగా రావాలి'

"ఎక్కడికి" అయోమయంగా అన్నాడు.

"వసుధమ్మగారు హాస్పిటల్లో ఉన్నారు"

ఇంకేమాటలూ విన్పించలేదతనికి. వెంటనే స్కూటరు స్టార్ట్‌చేసి అతనిని ఎక్కమన్నాడు. వీలయినంత స్పీడుగా నడుపుతూ హాస్పిటల్ చేరుకున్నారు. బుర్ర పని చెయ్యని స్థితిలో వాళ్ళెటు చెపితే అటు తిరుగుతూ వసుధ ఉన్న చోటుకి వెళ్ళాడు. మతి పోయినట్లయింది. తలకు కట్టుతో వసుధ స్పృహలేకుండా బెడ్‌మీద పడిఉంది. సెలైన్ డ్రిప్ ఇస్తున్నారు.

"ఏమిటిదంతా?" వణుకుతూ అడిగాడు.

మా ఆఫీసరుగారు, వసుధమ్మగారు కారులో వస్తుండగా యాక్సిడెంట్ అయిందటయ్యగారూ! వాళ్ళు వెళ్ళగానే తాళాలు వేసి వెనకాల నేను ఇంటికి బయలుదేరానయ్యా! కొంతదూరం వచ్చేసరికి జనం గుంపులు గుంపులుగా కనబడ్డారు. ఏంటాఅని చూసేసరికి కారు రోడ్డుకి ఓ పక్కగా ఆగి ఉంది. ఈ యమ్మ స్పృహలేకుండా పడి ఉంది. అయ్యగారు దెబ్బలతో మూలుగుతున్నారు. బాబోయ్ అని నలుగురి సాయంతో ఇక్కడికి తీసుకువచ్చానయ్యా! ' అంటూ జరిగిందంతా చెప్పాడు ఆఫీస్‌బాయ్.

"ఊ కొట్టడం కూడా మర్చిపోయి అదొక విచిత్రావస్థలో ఉండిపోయాడు రఘు.

* * *

"అమ్మా" నీరసంగా పిలుస్తూ కళ్ళుతెరిచింది వసుధ.

"ఏం కావాలమ్మా!" అంటూ పరుగెత్తుకొచ్చింది సుందరమ్మ. అంత నీరసంలోనూ ఆశ్చర్యపోయింది. అమ్మ ఎప్పుడొచ్చింది? ఏది ఏమైనా అమ్మను చూసి

**కళ్ళుమూసుకు పడుకున్నా మనసులో పొంగే ఆలోచనలకు ఆనకట్టపడలేదు. "ఇది నిజమా! రఘుకి తనమీద అనుమానమా! అంటే ఆయనకూడా అందరిలాంటివాడేనా? భార్యనే అనుమానించేంత అల్పత్వం ఉందా అతనిలో?**

మనసు హాయిగా నిట్టూర్చింది.

"ఎప్పుడొచ్చావమ్మా" ఆనందంగా అడుగుతున్న కూతురిని మరింత సంబరంగా చూస్తూ"

"ఎప్పుడు రావడమేమిటే తల్లీ! వారం రోజులకి ఈ నాటికి కళ్ళు తెరిచావు" కన్నీళ్ళు తుడుచుకుంది సుందరమ్మ. "వారం రోజులా!" విస్తుపోతూ జరిగింది గుర్తుచేసుకుంది.

అయిదు గంటలకల్లా లేచి ఫైల్సు సర్దుతున్న తనను ఆఫీసరుగారు రమ్మంటున్నారని పిలిచాడు ప్యూను. మనసులోని విసుగును బైటపడనీయకుండా జాగ్రత్తపడుతూ వెళ్ళింది.

"మిసెస్ వసుధా! ఈ పేపర్సు వెంటనే టైపు



కావాలి. ప్లీజ్! మీరు ఒక అరగంట స్పేర్ చెయ్యాలి" ప్రాధేయపడుతూ అడిగాడు ఆఫీసరు. ఎలా కాదనగలదు? ఉసూరు మంటూ టైపుమిషను ముందు కూర్చుని పని మొదలుపెట్టింది. చకచకా చేయవలసిన పని పూర్తిచేసి తలఎత్తి తెల్లబోయింది. లైట్లన్నీ వేసి ఉన్నాయి. చటుక్కున వాచి చూసుకుంది. ఏడయింది.

"అమ్మో! ఆయనెంత కంగారు పడుతున్నారో? ఏమిటో అనుకుంటూ త్వరగా ఆఫీసరుకి కాగితాలు ఇచ్చివద్దామని వెళ్ళింది.

"థాంక్యూ వెరీమచ్! బైదిబై చాలా చీకటి పడింది. నాకారులో డ్రాప్ చేస్తానుండండి" అన్నాడు ఆఫీసరు.

'అబ్బే వద్దండీ! నేను వెళ్ళగలను' బిడియంగా అంది.

"ఫర్వాలేదు. ఎలాగూ నేను వెళ్ళేదికూడా అటే కదా!" ఇంక కాదనలేక కారు ఎక్కింది. తన ఇంటి విషయాలడుగుతూ, తన పిల్లల సంగతులు చెప్పి నవ్విస్తూ కారు నడుపుతున్న అతనికి అనుకోకుండా స్కూటరుమీద ఇద్దరు కుర్రాళ్ళు రాష్‌గా ఎదురు వచ్చేశారు. వాళ్ళనెలా తప్పుకోవాలో అర్థంకాక సడన్‌గా పక్కకు తిప్పాడు కారుని. ఆ విసురులో కారు దేనికి వెళ్ళి గుద్దిందోకాని తనకు తలకు దెబ్బ తగిలింది. "అమ్మా అంటూ అరిచింది తను. అంతవరకే గుర్తుంది. అంటే ఆనాటి గొడవలో దెబ్బతగిలి ఇలా హాస్పటల్లో పడిందన్నమాట. మరి అతని మాటేమిటి! ఎలా ఉన్నాడు?

"మా ఆఫీసరుగారెలా ఉన్నారు" కంగారుగా అడిగింది.

"బాగానే ఉన్నాడు" తల్లిలో కలిగిన ఉలికిపాటు గమనించి ఏవేవో అర్థాలు వచ్చాయి.

"కులాసాగా ఉన్నారా?"

"ఏమిటే అంత కంగారు? బాగానే ఉన్నాడు. హాస్పిటల్లో ఉండి నిన్ననే ఇంటికి వెళ్లారు. " తల్లి కంఠంలోని అసంతృప్తినికూడా గమనించకుండా హమ్మయ్యా? అంటూ నిట్టూర్చి భర్తరాకకోసం

ఎదురుచూస్తూంది.

"అమ్మాయికి స్పృహ వచ్చింది నాయనా!" తల్లి మాటవిని చటుక్కున అటు తిరిగింది.

"అలాగా!" చాలా మామూలు విషయంగా అంటూ చూసి చూడనట్లు ఒక చూపు విసిరి తల తిప్పేశాడు రఘు. మెరిసే కళ్ళతో రఘుని చూస్తూ ఏదో మాట్లాడబోయిన వసుధ నిర్ఘాంతపోయింది.

"ఇదేవిటి? తనిలాంటి పరిస్థితిలో ఉంటే ఈయనిలా తప్పించుకు తిరుగుతున్నట్లు ప్రవర్తిస్తున్నారు? ఏం జరిగింది?" అత్తగారి చేతికి పళ్ళు, బ్రెడ్, ఫ్లాస్క్ ఇచ్చి "నేనిప్పుడే వస్తానండి" అంటూ వెళ్తున్నాడు రఘు. ఏం మాట్లాడాలో తెలియక విస్మయంగా చూస్తూ ఉండిపోయింది వసుధ.

నాలుగయిదు రోజులుగా ఇదంతా గమనిస్తుంటే అగమ్యగోచరంగా అన్పించింది. లాభంలేదు. ఇదేమిటో తేల్చుకోవాలి.

'అమ్మా!' నెమ్మదిగా పిల్చింది

"ఏమ్మా!" దగ్గరకొచ్చింది సుందరమ్మ.

"ఆయన ఎందుకమ్మా అలా ఉంటున్నారు?" అడగలేక అడుగుతున్న కూతుర్ని జాలిగా చూసింది.

'ఏమోనమ్మా నాకేమీ తెలియదు. కానీ....' అంటూ ఆపేసింది తటపటాయిస్తూ.

"చెప్పమ్మా! ఏవిటి అసలు విషయం?"

"ఫలానా అని నాకు తెలియదుగాని, మీ ఆఫీసరుగారి కారులో నువ్వెక్కడం, ఈ గొడవ, ఇదంతా నాకే ఏమిటోగా ఉంది. మరి అల్లుడుగారు....." ఇంకా ఏదో అనబోతున్నది.

"అమ్మా!" వినలేనట్లు అరిచింది వసుధ. డాక్టరు చెప్పిన విషయం గుర్తువచ్చి కంగారుపడింది సుందరమ్మ. అమ్మాయి బాగా కోలుకునేవరకు మనసు కలతపడే సంగతులేవీ చెప్పవద్దన్నారు. తను తొందరపడి అనేసింది.

"ఇదంతా నా ఆలోచనే! పాపం అతనేమీ అనలేదు. ఇదేమీ ఆలోచించకు తల్లీ! కళ్ళు మూసుకు పడుకో!" ముదురు సవరించి లాలనగా అంది సుందరమ్మ.

కళ్ళు మూసుకు పడుకున్నా మనసులో పొంగే ఆలోచనలకు ఆనకట్ట పడలేదు. "ఇది నిజమా! రఘుకి తనమీద అనుమానమా! అంటే ఆయనకూడా అందరిలాంటి వాడేనా? ఏదో ఒక సంఘటన ఆధారంగా తీసుకుని కట్టుకున్న భార్యనే అనుమానించేంత అల్పత్వం ఉందా అతనిలో. పేరుకు తగినట్లుగా ప్రజాభిప్రాయాన్ని మన్నించి భార్యను అడవికి పంపిన ఆ రఘురాముడికి వారసుడా ఈ రఘు!" వసుధకి మతిపోయినట్లుగా అయింది. నెమ్మదిగా తలతిప్పి చూసింది. తనలాగే తల్లికూడా ఏవో ఆలోచనలతో సతమతమై పోతున్నది. అమ్మ జీవితం నడచిన త్రోవలోనే తను పయనిస్తున్నదా? చరిత్ర చర్విత చరణం కాబోతున్నాదా? విషాదంగా గతంలోకి చూస్తూండిపోయింది వసుధ.

* * *

వాళ్ళు అడగకపోయినా చెయ్యాల్సిన విధి మనది అనుకుంటూ అనుకున్నదానికంటే ఘనంగానే పెళ్ళి జరిపించారు నారాయణగారు. అడగకుండానే అల్లుడికి ఇవ్వాలనుకున్న వన్నీ ఇచ్చారు. ఏ గొడవలూ లేకుండా సుందరి అత్తవారింటికి బయలుదేరింది. హాయిగా ఊపిరి పీల్చుకున్నారు తల్లిదండ్రులు.

పెళ్ళయి వెళ్ళిన సుందరి మళ్ళీ పండుగలకు కూడా పుట్టింటికి రాలేదు. అత్తవారు ఎంత ప్రేమగా చూసినా మనసు ఆపుకోలేని నారాయణగారు రెండుమూడుసార్లు కూతురిని తీసుకురావటానికి వెళ్ళివచ్చా రు. ఆ ఇంటి వైభవం, వాళ్ళు సుందరిని ఆప్యాయంగా ఆదరించే తీరు చూసి వారిమాట కాదనలేక ఒక్కరే తిరిగి వచ్చేసేవారు. ఒక్కగానొక్క కూతురు సుఖప్రదమైన జీవితం గడుపుతున్నదనే ఆనందంతో తృప్తిగా ఉంటున్నారు.

ఎదురుచూడని అతిథిలా, అకాల వర్షంలా ఒకరోజు పుట్టింటికి వచ్చింది సుందరి. సంభ్రమంగా సంబరపడుతూ కూతురిని ఆహ్వానించారు తల్లిదండ్రులు. కాని ఆమె ముఖంలో పేరుకున్న నిరాశా, నిర్లిప్తతలు చూసి నిర్ఘాంతపోయారు. నెమ్మది నెమ్మదిగా కూతురు చెప్పిన వివరాలు విని కుప్పకూలిపోయారు. తాము నిర్మించిన ఆశాసౌధాలు, పునాదులు లేనివని ఆలస్యంగా తెలుసుకున్నారు.తెలిసేసరికి జరగవలసిన అన్యాయం జరిగిపోయింది. ఏ కూతురు సౌఖ్యంకోసం ఇన్ని అగచాట్లు పడ్డారో ఆ కూతురు అత్తగారింట్లో ఆదరణ, నిలువనీడ కోల్పోయి పుట్టింటికి చేరింది. ఇన్నాళ్ళూ అత్తగారింట్లో జీతం బత్తెంలేని బానిస బ్రతుకు బ్రతికిందని వెట్టిచాకిరితో శరీరం బండబారిపోయిందని విని విలవిలలాడింది ఆ తల్లి మనసు. పనిమనిషి పనికోసం వదలలేని యజమానురాలి మనస్తత్వంకల సుందరి అత్తగారు కోడలిని పండుగకుకూడా పుట్టింటికి పంపకపోవడంలోని మర్మం తెలిసివచ్చింది. ఆవిడ చూపే ఆదరణ, ఆప్యాయత గోల్డుకవరింగ్ నగలకుండే మెరుపులా అంతా బూటకమని నిజానికి ఆవిడ కోడలుగా బతికే కంటే చావటమే మేలనే పరిస్థితికి దిగజారేలా చెయ్యగల దిట్ట అని విని నోటమాట రాలేదు వాళ్ళకు.

ఇంచుమించు అత్తవారి విషయం సుందరి మర్చిపోతున్న దశలో అనుకోకుండా వచ్చాడు ఆమె భర్త సత్యం. అన్నీ మరచి అతడిని ఆదరించింది. నారాయణగారు కూడా మోడవబోయిన కూతురి జీవితం చిగురిస్తున్నందుకు ఆనందించారు. వారంరోజులు సుఖంగా గడిపి వెళ్ళాడు సత్యం. భర్తనుంచి తనకు రాబోయే ఆహ్వానం కోసం ఎదురు చూస్తుండగానే రెండు నెలలు గడిచాయి. ఏదో అనుమానం తోచింది సుందరికి. పర్యవసానంగా తను తల్లి కాబోతుందని డాక్టరు చెప్పినపుడు సంతోషించాలో, ఏడవాలో తెలియలేదు. పుట్టబోయే పసిబిడ్డ తండ్రి ఉండీ లేనివాడవకూడదని కూతుర్ని తీసుకుని వియ్యాలవారింటికి బయలుదేరారు నారాయణగారు. సంతోషంగా శుభవార్త చెప్పబోయిన నారాయణగార్ని మధ్యలోనే ఆపేసింది సుందరి అత్తగారు. మనవుడు పుట్టబోతున్నా మీ మనసు మారటంలేదా అని అడిగినదానికి 'మనసు మారటమేమిటి మనుషులే మారిపోతుంటే అని దీర్ఘాలు తీస్తూ జవాబిచ్చింది. ఆవిడ ఉద్దేశ్యం అర్థంకాక తెల్లబోయారు తండ్రీకూతుళ్ళు. ఆ బిడ్డకు తండ్రి మా అబ్బాయికాదంటూ వాళ్ళనెత్తిమీద రాళ్ళ వర్షం కురిపించింది.



### డింక్

నిషారావు. బేరర్ని పిలిచి—

"నువ్వు అందుకొన్న అత్యధిక టిప్ ఎంత?" అడిగాడు.

"వంద రూపాయలు సార్"


"ఈసారి ఈ ప్రశ్న ఎవరయినా నీకు వేస్తే రెండొందలు అని చెప్పి నేనిచ్చినట్లుగా నా పేరు కూడా చెప్పు" అంటూ సర్వర్ చేతిలో రెండొందలు పెట్టాడు

"అవునూ, ఆ వంద రూపాయలు టిప్ ఇచ్చినతను ఎవరు?" అని అడిగాడు మళ్ళీ నిషారావు.

"మీరే సార్"

తడుముకోకుండా చెప్పాడు సర్వర్.

-కె. వెంకట రామఅక్కయ్య
(నెల్లూరు)



తెచ్చిపెట్టుకున్న సహనం హరించుకుపోగా గొడవ పడటానికి సిద్ధమయ్యారు నారాయణగారు. 'ఓయబ్బ పౌరుషం' అంటూ మూతి ముప్పయి వంకరలు తిప్పి అంది మీ అమ్మాయి మా యిల్లు వదిలి ఎన్నాళ్ళయింది' అని

అప్పటికి ఆవిడ తీసే లా పాయింటు అర్థమయింది. మొన్న సంక్రాంతికి మీ అబ్బాయి వచ్చి వారం ఉండి వెళ్ళాడని నచ్చ చెప్పబోయారు. మీ అమ్మాయి నెల తప్పింది కాబట్టి మా అబ్బాయి పండక్కి వచ్చాడంటారా? ఇంకా నయం. రోజూ రాత్రిపూట మీ ఊరొచ్చి పగలు ఇక్కడుంటున్నాడనలేదు. మీ అమ్మాయి మీ ఇల్లు చేరాక మీ ఊరు రావటం కాదు కదా? మీ అమ్మాయి పేరు కూడా తలవలేదు. ఇంత జరిగాక మీకు, మాకు సంబంధంలేదు. ఆ బిడ్డకి బాబెవడో వాడి కాళ్ళమీద పడి ఏడవండి అని భీకరంగా అరుస్తూ దభీమని తలుపులు మూసింది. అయోమయావస్థలో ఇంటికి తిరిగి వచ్చారు. కోర్టుకువెళ్ళి వాళ్ళందరికి బుద్ధివచ్చేలా చేస్తానంటూ ఆవేశపడే తండ్రిని శాంతింపచేసింది సుందరి. నా బ్రతుకు నన్ను బ్రతకనివ్వండి. నేను వద్దనుకునేవాళ్ళ పంచన బ్రతకలేను అంది. ఆ తరువాత పుట్టిన కూతురికి 'వసుధ' అని పేరుపెట్టి చేతనైనంత ముద్దుగా పెంచింది. విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకురాలిని చేసింది. సహృదయుడయిన రఘు వసుధని ఏరికోరి చేసుకున్నాడు.

* * *

వెలరోజులుగా రఘు మౌనం వైఖరి చూసి తనలో తనే కుమిలి పోతోంది వసుధ. తల్లికూడా అదో మాదిరి నిర్లిప్తతతో ఉంటున్నది. "విషయం తెలియకుండా ఈ చిత్రహింస ఏమిటి? ఈ రోజు అసలు సంగతేమిటో తేల్చుకోవాల్సిందే" అనుకుంది నిద్రలేస్తూనే వసుధ

'ఆయన ఏరమ్మా?' యధాలాపంగా అడిగినట్టు అడిగింది.

"మీకు బాగా తెలిసిన స్నేహితుడట. అతన్ని రైలెక్కించి వస్తానని వెళ్ళారు." వసుధ ఆరాటం తెలియని సుందరమ్మ జవాబిచ్చి మళ్ళీ బియ్యం ఏరంటంలో నిమగ్నురాలయింది. రఘుకోసం ఎదురు చూస్తూండగానే సాయంత్రం అయిదయింది.

"త్వరగా తయారవు వసూ! గుడికి వెళ్ళాలిట" తల్లి హడావుడి పెట్టేసింది. తలారా స్నానం చేసి వచ్చేసరికి కొత్తబట్టలు చేతికందించింది. తయారై వచ్చిన వసుధని చూసి కళ్ళు మరల్చుకోలేక పోయింది సుందరమ్మ.

పాలనురుగులాంటి తెల్లని వెంకటగిరి జరీ చీరలో, తలలో జాజి పూలతో దేవకన్యలా మెరిసిపోతోంది. "ఛ! ఛ! తల్లి దిష్టి అన్నిటికంటే గొప్ప దిష్టి అంటారు. నా తెలివి మండిపోను' అని తనకు తనే తిట్టుకుంది. ముగ్గురూ కలిసి గుడికి వెళ్ళారు. పొరపాటున కూడా చూపులో చూపు కలపలేదు రఘు. విరక్తిగా నవ్వుకుంది వసుధ.

అమ్మ తృప్తికోసం భోజనం అయిందనిపించి తన గదిలోకి రాబోయిన వసుధ తృళ్ళిపడి ఆగిపోయింది. టేబిల్ దగ్గర ఏదో చదువుతూ కూర్చుని ఉన్నాడు. ఇన్నాళ్ళ అతని ప్రవర్తన తనలో ఏదోజంకుని కల్గించటంతో నిశ్శబ్దంగా వెళ్ళి మంచం మీద కూర్చుంది. అంతలోకి ఈ రోజు ఏదో ఒకటి తేల్చాల్సిందే అన్న ప్రొద్దుటి తన నిర్ణయం గుర్తుకువచ్చింది. నెమ్మదిగా అడుగులో అడుగు వేస్తూ భర్తని సమీపించి భుజంమీద చేయివేస్తూ "ఏమండీ! ఎందుకిలా ఉంటున్నారు? నేనేం తప్పు చేశాను. మీ మనసులో మాట చెప్పకుండా నన్నెందుకిలా హింసిస్తున్నారు! నన్ను నమ్మండి. "మాట పూర్తి కాకుండానే రఘు చటుక్కున వెనక్కి తిరిగి వసుధను చేతులతో చుట్టేస్తూ గుండెల్లో ముఖం దాచుకున్నాడు. తెల్లబోయింది వసుధ. ఎగిరిపడ్తున్న అతని భుజాలు అతను పడుతున్న వేదనని తెల్పుతున్నాయి. అతని ఆవేశం తగ్గేవరకూ బొమ్మలా నిల్చుండిపోయింది.

"నా వసూ!" తలెత్తి నవ్వుతూ పిలిచాడు. తుఫాను వెలిసిన నాటి ఉదయంలా నిర్మలంగా ఉంది అతని వదనం.

తడి తడిగా ఉన్న అతని కనులు ప్రేమోద్వేగంతో మెరిసిపోతున్నాయి. ఇది కలేమో, కరిగిపోతుందేమో అన్నంతగా వసుధను దగ్గరకు చేర్చుకుని "నన్నన్యాయం చేస్తావేమో అని ఎంత భయపడ్డానో తెలుసా! నీకు ప్రాణభయం లేదని చెప్పేదాక నా ప్రాణం కూడా అటూఇటూ ఊగిసలాడింది. ఇంక భయం లేదని చెప్పాక

హమ్మయ్యా! అనుకున్నాను. నీకు మానసికంగా గాని శారీరకంగా గాని ఉద్రేకం కలగకూడదని చెప్పారు. నీతో మాట్లాడితే ఇలా ఎక్కడ బాధపడి నిన్ను బాధపెడ్తానో అని నీ వైపుకూడా చూడకుండా జాగ్రత్తపడ్డాను. నిన్న

డాక్టరు నీవు అన్నివిధాలా ఆరోగ్యవంతురాల వయ్యావని చెప్పింది. మన పునర్జన్మ మళ్ళీ ప్రారంభమవబోతున్నదికదా! ఇకముందు ఇలాంటి ప్రమాదాలేవీ రాకుండా సుఖప్రదమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ దేవుణ్ణే కోరటానికి ఈ రోజు నిన్ను గుడికి తీసుకువెళ్ళాను.

వసుధా! ఇప్పుడెలా వున్నావో తెలుసా! నీ ముగ్ధ సుందర మనోహర రూపం నాకు పునర్జన్మ ప్రసాదించటానికి వచ్చిన దేవతవా అన్పిస్తున్నది. నా వసూ! నా దేవతా!" ఆర్తిగా అంటూ తననల్లుకుపోతున్న రఘు ప్రేమవాహినిలో కొట్టుకుపోతున్న వసుధ ఆనందోద్రేకాలను ఆపుకోలేకపోయింది. "ఇంతటి ప్రేమమూర్తిని తను ఎంత అసహ్యంగా ఆలోచించింది? అతని ఆరాధనని తను

అనుమానంగా అనుకొని చిత్రహింస అనుభవించింది. రఘుని మామూలు మగవాడిగా భావించి తన అజ్ఞానం బయటపెట్టుకుంది. ఇంకా నయం! తెలివి తక్కువగా ఇంకా మాట్లాడి అతనిని బాధ పెట్టలేదు. ఈ జీవిత లతకి రఘు అనే ఆలంబన చాలు" ఆనందాశ్రువులు జలజలరాలుతుండగా మనసా, వాచా అతన్ని ఆరాధిస్తూ మనశ్శరీరాలు అతనికి అర్పణ చేసింది వసుధ.



## వంట

"ఈ సాహసయాత్రలో పాల్గోవాలంటే చాలా కష్టాలకు సిద్ధమయి ఉండాలి. ముఖ్యంగా ఎటువంటి ఆహారం తీసుకోవడానికయినా సిద్ధపడి ఉండాలి" చెప్పాడు గ్రూప్ కెప్టెన్.

"ఓ. యస్. నాకేం ఫర్వాలేదు. నేను రెడీ" అన్నాడు వీరేశం ధైర్యం తన భార్య చేసిన వంటను గుర్తుచేసుకుంటూ.

—వై. గణేష్(హైదరాబాద్)

